# నమ్మలేని నిజం

—ఎమ్. ఐ. కిషన్

**"నే నమ్మను"** అన్నాడు ప్రసాద్.

నమ్మ శక్యం కాని విషయాలు అనేకం ఉంటాయి. నిజమే కాని, నమ్మ శక్యం కాని విషయాలు జరగవు, జరగకూడదు అని ఎక్కడా లేదు. జరుగుతూనే ఉంటాయి.

నూరు అబద్ధాలైనా ఆడి ఒక ఆడపిల్ల పెళ్ళి చేయాలని ఒక సామెత. వాస్తవానికి అది సామెత కాదు— హితవు. ఆ హితవులో కావలసినంత సబబు ఉంది. సబబే కాదు, విశాల దృక్పథం ఉంది.

ఓపికగా నూరు అబద్ధాలాడే వాళ్ళెందరు? ఉంటారు కొందరు. కాని, నాలుగో, అయిదో ఆడి, ఆపైన ఆడే ఓపికలేని వాళ్ళవల్లనే అనేకులు ఆడపిల్లల జీవితాలు చేరవలసిన గమ్యాన్ని చేరక, చేరరాని మార్గాలు చొచ్చి, ఎటు వెళతాయో, ఎలా ముగుస్తాయో అన్నది వూహాకందని విషయం కాదు—అనేకానేక అనుభవాలు ప్రపంచాన్ని పరిశీలించగలిగితే.

ఎందు కలాంటి బ్రతుకు బ్రతకడం? దాని కన్నా చావడం మేలు—అనేవాళ్ళూ చాలా మంది. చచ్చాక జరిగే మేలేమిటో ఆ మందిలో ఒక్కరూ చెప్పలేరు. చెప్పడానికి చెపుతారు చావమని. చెప్పడం తేలికే. కాని, చావవలసి వస్తే ఎవరి ప్రాణం వారికి తీపి. తనదాకా వస్తే కాని చెప్పినంత తేలిక అవునో, కాదో తెలియదు, ఎవరికైనా.

"ఏనాడో ఉరిబోసుకు చచ్చి ఉంటుందను కున్నాను" అన్నాడు ఆ ప్రసాదే.

"చావాలంటే ఈ రోజుల్లో ఉరెందుకు— గుప్పెడు మాత్రలు చాలు కాని? చావలేదు, మరి" అన్నాడు కృష్ణమోహన్.

"చచ్చి ఉంటుందనుకోలేదులే— ఏ సాని కొంపల్లోకో చేరి ఉండవచ్చనుకున్నాను."

"లేదు. సంసారం చేసుకుంటూందని చెపుతున్నాగా ఒక పక్క?"

"సలక్షణంగానే?"

"ఆహా! ముచ్చటైన ముగ్గురు బిడ్డల్ని కూడా కన్నది."

"నమ్మలేకపోతున్నాను."

నమ్మలేకపోతున్నానని ప్రసాద్ అంటున్నాడంటే, అందుకు తగిన కారణం ఉంది. నూరు అబద్ధాలే కాదు, ఎవరైనా సరళ విషయంలో ఆడవలసింది. వెయ్యిన్నొక్క అబద్ధాలు ఆడాలి. అంత విచ్చలవిడిగా విహరించింది సరళ. వెయ్యిన్నొక్క అబద్ధాలాడే ఓపిక ఈ ప్రపంచంలో లేదే! అందుకు నమ్మలేకపోతున్నాడు.

"నేనూ నీలాగే అనుకున్నాను మొదట."

"మొదట అంటే?"

"సరళను కలవక ముందు."

"అయితే, సరళను కలిశావా? కలవడానికి అవకాశం ఉందా?"

"కలిశాను. అవకాశం దానంతట అదే వచ్చింది. దారి వెంట పోతున్న నన్ను సరళే పిలిచింది."

"ఆహా! అయితే, మొగుడు ఇంట్లో లేడన్న మాట!"

"ఆ సమయాన లేడు."

"అయితే, ఛాన్సు ఇచ్చిందా?"

"లేదు."

"అయితే, వూరుకున్నావా? పాత ఖాతాయేగా?"

"అలా అనుకునే పొరపడ్డాను."

"ఏం? మహా పతివ్రతలా పోజిచ్చి బెట్టు చేసిందా?"

"చెప్పేదంతా విన్నాక ఏమైనా అను."

"అసలేం జరిగిందేమిటి?"

"సరళ పెళ్ళికావడం మా వూళ్ళోనే జరిగింది. అదొక వింతగా చెప్పుకున్నారు వూరంతా. నీలాగే. ఉద్యోగ రీత్యా వచ్చాడు ధర్మారావు, మా వూరుకి."

"ఎవడా ధర్మారావు? సరళ సంగతి తెలియక లవ్వులో పడ్డాడా?"

"సరళ భర్త లవ్వులో పడ్డాడో, వలలో పడ్డాడో నాకేం తెలుసు? మనలాగే సరళను మరిగాడు మొదట."

"కొత్త కుర్రవాడని పతివ్రతగా నటించి బుట్టలో వేసుకుందేమో?"

"ఏమో? ఎలా జరిగిందో నాకూ తెలియదు. మొత్తానికి పెళ్ళి జరిగింది. ఆ వెంటనే ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి సరళతో వెళ్ళిపోయాడు ధర్మారావు. ఆ తరవాత ఎక్కడ ఉన్నాడో, ఏ ఊళ్ళో ఉన్నాడో ఎవరికీ తెలియదు."

"మరి, నీ కెక్కడ కలిసింది?"

"విజయనగరంలో. పనిమీద వెళ్ళాను విజయనగరం. దారే పోతున్న నన్ను కేకవేసి పిలిచిన సరళను చూచి సంబరపడిపోయాను. ఆ వేళకు ఖర్చు లేకుండా కాలక్షేపం దొరికినట్టే అనుకున్నాను. 'ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు, కృష్ణా! తెలిసిన మొహాలకోసం మొహం వాచిపోయింది, ఈ వూరు వచ్చాక. బాగున్నావా? పెళ్ళి అయిందా? పిల్లలెందరు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. 'ఆ మాట లన్నీ ఆ తరవాత కాని, మీ ఆయన ఇంట్లో లేడా?' అన్నాను. నా తొందర నాది. దొరికిన అవకాశాన్ని జారవిడవకూడదని. 'లేరు. కాని, ఏం?' అంది. 'అయితే, మంచి సమయాన్నే వచ్చానన్నమాట!' అనేశాను. 'నీ ఉద్దేశ్యం గ్రహించకపోలేదు కాని, కృష్ణా. ఆయనే ఉంటే మరీ మంచి సమయమని నీవే అనుకునేవాడివి. అంత చల్లటి కాలక్షేప మివ్వగల డాయన. ఆయనతో మాట్లాడడమే అదొక సరదాగా ఉంటుంది. ఆయనతో జీవితం మొదలుపెట్టాక జీవితానికి విలువ లెన్నో ఉన్నాయని బోధపడింది నాకు. మునిగిపోతున్న నాకు చేయి అందించి, వెలికి తీసిన వా డాయన. అంతేకాదు. తడి తుడిచి, మారు వస్త్రమిచ్చి, వణుకుతున్న నాకు సెగ చూపి, భయపడుతున్న నాకు ధైర్యాన్ని ఇచ్చి, నీవూ ఒక మనిషివే, సరళా! అంటూ ఆయన చెప్పిన మాటలు నా కింకా చెవుల్లో ప్రతిధ్వనిస్తుంటాయి. అందుచేత ఎట్టి పరిస్థితిలోనూ నేను వెనకటి సరళను కాలేను. వెనకటి సరళే నిన్ను కేక వేసిందనుకొని వెనకటి కృష్ణగానే వచ్చావన్న మాట.

చూడు, కృష్ణా! పసితనంలో పిల్లలంతా ఏది నోటబెట్టాలో, ఏది పెట్టకూడదో తెలియని స్థితిలో ఏదో ఒకటి తినకూడనిది తిని ఉన్నవారే. అది గొంగళిపురుగైనా కావచ్చు, కోడి రెట్టయినా కావచ్చు, మరేదైనా కావచ్చు. అందుకని ఒకప్పుడు తిన్నావుగా—ఇప్పుడు తినడానికేం? అంటూ రెట్ట తినమని నన్నూ, పురుగును మింగమని నిన్నూ ఎవరైనా అంటే అది సబబా? ఎవరిదాకానో ఎందుకు? నీవు నన్నుకాని, నేను నిన్ను కాని ఆలాగున అడగవచ్చా? చెప్పు, కృష్ణా' అంది.

"అబ్బో! శ్రీరంగనీతులు బాగా నేర్పిందన్న మాట?" అడ్డు తగిలాడు ప్రసాద్.

"సరిగ్గా అదే మాట అన్నాను, ప్రసాద్. నేనూ ఆ మాటే అడిగాను. దానిమీద ఏమందో తెలుసా?"

"మరీ పట్టపగలటయ్యా! మొగుడు వచ్చే వేళ అయింది. మాపిటికి రా అని ఉంటుంది."

"పప్పులో కాలేశావు. చెప్పేది వినవయ్యా. ఆఖర్న నీ వేమైనా అను. 'నీతి అంటేనే శ్రీరంగడు,

శ్రీరంగడంటేనే నీతి, కృష్ణా. ఆ రంగడితోనే జీవించే వాడికి నీతి ప్రత్యేకంగా నేర్చుకునే పనే ముంటుంది? నీతికి దూరంగా ఉన్నవాడికే నీతి నేర్చుకోవలసిన అవసరం ఉంటుంది. నేర్చుకున్నాక చేతులు కాల్చుకోవద్దని మరొకరికి చెప్పాలనే తపన ఉంటుంది. ఉండడం కాదు, కలుగుతుంది. ఆ తపనతోనే చెపుతున్నా, కృష్ణా. ఆ తపనతోనే కాని, వెనక నేను దూరింది దొమ్మరి గుడిసెలు కావని నిన్ను మభ్యపెట్టడానికి కాదు. చెప్పావులే, పెద్ద! ఆ గుడిసెల్లోనే దూరదాం—అనడం నీకే కాదు, ఎవరికైనా న్యాయం కాదు. ఆ యౌవన దశలో నీవు, నేనే కాదు—ఎవ్వరైనా ఏదో ఒక



## కొంగుకు ముడి


— శ్రీమతి పి. సీతాదేవి

రీతినా తొందరపడడానికో, తప్పటడుగు వేయడానికో అవకాశం ఉంటుంది. అలా తప్పటడుగు వేసి తూలి పడబోయి, నలుగురి నోళ్ళలో పడక ముందే జాగ్రత్తపడేవాళ్ళు ఉన్నారు. అలా పడుతూ, లేస్తూ నడవడం బాగుండలేదని తిన్నగా నడవడానికి యత్నించి, నడక దిద్దుకొన్నవాళ్ళూ ఉన్నారు. ఎలా నడిచినా ఫర్వాలేదు, నాకేం? నేను మగ మహారాజా ననుకున్న నీబోంట్లకు అది నిజంగానే ఫర్వాలేదు. అంత ధైర్యంగా ఆడపిల్ల—నాకేం?—అనుకుంటే మాత్రం ఆమె బ్రతుకు చాలా మలుపులు తిరగవలసిందే. బంగారు అవునో, కాదో?—గీటు గీచి చూడవలసిన బ్రతుకు ఆడపిల్లది. ప్రస్తుత సంఘం మగవాడి కా గీటు రాయితో పని లేదన్నది. దానికీ ఒక గీటురాయి నిర్ణయించి ఉంటే అస లిన్ని అనర్థాలకు తావు ఉండేది కాదేమో? ఆ ప్రసాదే నన్నిలా దూరం చేసుకునేవాడు కాదేమో?' అంది."

"అయితే, నే నింకా గుర్తున్నా నన్న మాట !"

"నేనూ అదే మా టన్నానయ్యా. సరిగ్గా అదే మాట అన్నాను. ప్రసాదే అని ఏముంది, కృష్ణా? నీవుమాత్రం గుర్తులేవా? గుర్తుండబట్టేకదా పిలిచాను? మీ రిద్దరే అని మాత్రం ఏముంది, కృష్ణా? ఎరిగి ఉన్న వాళ్ళంతా గుర్తున్నారు. ఎందుకు గుర్తు ఉండరు? జీవితంలో తారసపడే వాళ్ళంతా అందరికీ గుర్తు వస్తూనే ఉంటారు. ఎల్లప్పుడూ కాకపోయినా, ఎప్పుడో ఒకప్పుడైనా గుర్తు రాక పోరు. కాని, ప్రసాద్ నాకు ప్రత్యేకంగా గుర్తు వస్తూ ఉంటాడు — ప్రేమించానంటూ నా కొంగట్టుకు తిరిగినవాడు ప్రసాద్. సరళా, సరళా—అంటూ నా పేరు జపించినవాడు. అదంతా నిజమని నమ్మినదాన్ని నేను. ఆ నమ్మకంతో భావి జీవితమంతా ప్రసాద్‌తోనే నింపుకుని ఎన్నెన్నో కలలు కన్నాను. తొందరపెడితే నమ్మి తొందర పడ్డాను. తొందరపెట్టడం అతడి తప్పూ కాదు, తొందరపడడం నా తప్పూ కాదు. ఆ వయసు అలాంటిది. అతడితోటిదే లోకమనుకున్నాను కనక ప్రసాద్ ప్రత్యేకంగా జ్ఞాపకం వస్తూంటాడు. ప్రసాద్ నన్ను కాదనడం తేలికగా అనేశాడు. ఏ కారణమూ లేకుండా అనేశాడు. అలా జరుగుతుందని తెలియక నేను బోర విరుచుకుని తిరిగినందుకు ఆ తరవాత ఏమైందో, ఒక్కొక్క మెట్టూ నే నెట్లా దిగజారానో నీకు—నీకేకాదు—మన ఊళ్ళో ఎవరికిమాత్రం తెలియని దేముంది? నేననే ఏముంది? నాలాగే ఎందరో దిగజారిన వాళ్ళు ఉంటారు. అందరిమీదా ఒక చెరగని ముద్ర వేస్తుంది సంఘం. ఆ ముద్ర నాకూ వేయడంతో నిండా మునిగితే చలి ఏమిటనుకున్న దాన్ని నేను. మునిగాను. అడుసు తొక్కనేల కాలు కడగనేల? అంటారంటే ముందు తొక్కడ మెందుకు? ఆ వెనక కడుక్కోవడ మొకదండుగా? అన్న అర్థమే తీసుకున్నా కాని, కడుక్కోవచ్చు, కడుక్కోరాదని ఎవ్వరూ అనలేదుగా అన్న విషయాన్ని గుర్తించలేకపోయాను. అందుకే ప్రసాద్‌తో వ్యవహారంవల్ల అల్లరిపాలైన నేను ఆ వెనక నీవైనా మరొకరైనా ప్రేమించానంటూ నా వెంటబడితే అది ప్రేమ కానేకాదు, కామమని తెలిసి కూడా నా దాహం నేను తీర్చుకొని, మీ దాహం తీర్చాను. ప్రేమమీద నమ్మకం ప్రసాద్‌తోనే పోయింది. పెళ్ళిమీద ఆశ ఏనాడో అడుగంటింది. అలాంటిది—సరళా! అడుసు తొక్కావు, కాళ్ళు కడుక్కోకూడదు— అని నాతో ఎవరైనా అన్నారా? అసలు తొక్కడ మెందుకు, కడుక్కోవాలంటే బోలెడు శ్రమకదా?—అనే అన్నారు. అంతే, సరళా, అంతే. నీవు నీ కాళ్ళు కడుక్కోవటంలో తప్పు లేదు—అని తెలిసి కాళ్ళు కడిగించినవారు ధర్మారావుగారు. కడిగించారనేకంటే ఆయనే నన్ను కడిగి శుభ్రపరిచారనడం న్యాయమేమో?' అంటూండగా పిల్లలు వచ్చారు. 'అదుగో, పిల్లలు వచ్చేస్తున్నారు. ఆయనా వచ్చే వేళ అయింది. ఈ పూటకు ఉండిపో, కృష్ణా. భోజనం చేసి పోదువు' అన్నది. త్రుళ్ళిపడ్డాను. 'ఇతడెవడంటే ఏమని చెపుతావు మీ ఆయనతో?' అని అడిగాను. 'నిన్నెరగరనుకున్నావా ఆయన? కాకపోతే నిన్నెప్పుడూ చూడలేదు కానీ, నీ వెవరో బాగా తెలుసు. ఇటుగోనండి, కృష్ణమోహన్ ఇతడు—అని పరిచయం చెయ్యాలి నేను. అంతే' అని నవ్వింది. 'అంటే?' అన్నాను. 'గతం గతం, నాస్తి అంటారాయన. గతం గతం నాస్తి అని నాకు నేర్పారు. నీవూ ఆ మాట నేర్చి నన్నొక స్నేహితురాలుగా భావించుకో, కృష్ణా. ఒకరి కొకరం ఎడం అయ్యామే కాని, ఒకరి కీడు మరొకరం కోరవలసిన అవసర మేముంది? ఆత్మీయులుగా పలకరించుకోవడానికి అడ్డేముంది? నేను సుఖంగా జీవిస్తున్నానంటే నీకు సంతోషం కలగదా? అవునూ—నీవూ చెప్పావుగాదు. పెళ్ళి అయిందా? పిల్లలెందరు?' అంటూ—'ఇటు రండిరా బాబూ, ఇటు రండి' అని పిల్లల్ని కేకలేసి, 'వీడు నా పెద్దవాడు, కృష్ణ. పేరు ప్రసాద్. వీడు రెండవవాడు. పేరు కృష్ణమోహన్. వీడు ఆఖరివాడు. పేరు శ్యామసుందర్' అంటూ ముచ్చటగా ఉన్న ముగ్గురు పిల్లల్నీ పరిచయం చేసింది. ఆ పేర్లు విని నిర్ఘాంత

పోయాను. ఎత్తి ముద్దాడాను. 'కృష్ణమోహన్ ఎవరమ్మా?' అనడిగాడు కృష్ణమోహన్. 'నీకు పెదనాన్నగారు అవుతారులే, నాన్నా' అంది. ఇక అక్కడ ఉండలేకపోయాను, ప్రసాద్, ఉండలేక పోయాను. 'వెళ్ళి వస్తా, సరళా' అంటూ లేచి పోయాను. ఉండు, కృష్ణా. ఆయన వచ్చేవేళ అయింది, ఎంత? ఒక గంటలోగానే వచ్చేస్తా రండి. 'అమ్మో గంటే?' అంటూ ఆ వంకనే అర్జెంటు పని ఉందని, మరోదఫా వచ్చినప్పుడు వస్తానని చెప్పాను. 'ప్రసాద్ ఎలా ఉన్నాడో, ఎక్కడ ఉన్నాడో తెలుసా, కృష్ణా?' అని అడిగింది. ఏలూరులో కాబోలు ఉంటున్నాడని చెప్పాను. వివరా లడిగితే చెప్పలేకపోయాను. 'ఈమాటు వచ్చేటప్పుడు వివరంగా తెలుసుకొని రా, కృష్ణా. ఎక్కడైనా ప్రసాద్ కనిపిస్తే ఒకమాటు రమ్మన్నానని నా మాటగా చెప్పు' అంది. ఎందుకో కాని ప్రత్యేకించి నీకీ మాట చెప్పాలనిపించింది.





Studio Amin/SC

అది నా ధర్మమనిపించింది." ముగించాడు కృష్ణమోహన్.

పని కట్టుకొని విజయనగరం వెళ్ళాడు ప్రసాద్.

"ఎవరూ?" అంటూ తలుపు తీసిన ధర్మారావుతో ఏమని చెప్పాలో తోచక, "సరళ లేదాండీ?" అని అడిగాడు.

"లేదండీ. మా అమ్మకు సుస్తీగా ఉందనంటే కొన్నాళ్ళు ఉండి వస్తానని వెళ్ళింది. ఇంతకూ మీరు?"

"ఆమెకు దూరపు బంధువునిలెండి." ఏమనాలో తోచక తోచిన మాట అనేశాడు ప్రసాద్.

"నాకు తెలిసినంతవరకూ సరళకు తల్లి తప్ప మరో బంధువంటూ ఎవ్వరూ లేరే? ఆ తల్లి కూడా మాతో పాటే వచ్చేసి ఇక్కడే చనిపోయింది. ఇంతకూ మీరు?"

"దూరపు బంధువునని చెపుతున్నాగా?"

"మీ పేరు?"

"ప్రసాద్."

"ఓహో! ప్రసాద్‌గారా! అలాఅని చెప్పరేం? రండి, రండి. లోనికి రండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్! ఈమధ్యనే అన్నది సరళ 'కృష్ణమోహన్‌తో ఒక మాట అన్నాను. ప్రసాద్‌కు కాని ఆ కబురందితే రావచ్చు' అని. కరెక్టుగానే ఊహించిందన్న మాట సరళ. కూర్చోండి. ఇప్పుడే వస్తాను. క్షణంలో వచ్చేస్తా" అంటూ లేచాడు ధర్మారావు.

ఆ ధోరణికి విస్తుపోయాడు ప్రసాద్.

అంతలోనే వచ్చాడు ధర్మారావు, రెండు కప్పులతో కాఫీ పట్టుకొని.

"బాడ్ లక్, ప్రసాద్ గారూ, బాడ్ లక్! నిన్ననైనా వచ్చారు కాదు. నిన్ననే వెళ్ళింది సరళ. మీరు వచ్చినందుకు ఎంతగా సంతోషించేదో!"

చిరు చెమటల్లు పట్ట నారంభించాయి ప్రసాద్‌కు.

"చెప్పండి, ప్రసాద్‌గారూ. ఏమీ మాట్లాడరేం? రేపు రాగానే నన్ను వేధిస్తుంది, సరళ— ఏమన్నాడు ప్రసాద్ అని. చెప్పండి– మీకు పెళ్ళయిందా? పిల్లలెంతమంది? ఏం చేస్తున్నారు? ఏ ఊళ్ళో ఉన్నారు? చెప్పండి."

ఏమి టిది? కలా? నిజమా? బిత్తర పోతున్నాడు ప్రసాద్.

"చూడండి, ప్రసాద్‌గారూ. మీరు భయ పడుతున్నారు. ఎందుకో నాకు తెలుసు. నేను సరళ భర్తను కనక నా కంతా తెలుసు. సరళ మిమ్మల్ని ఎంతగా ప్రేమించిందో తెలుసు. మీ రామె నెంతగా ప్రేమించారో మాత్రమే తెలియదు."

బెదురుగా చూశాడు ప్రసాద్.

"నో, నో, ప్రసాద్. వింతగా ఉంది కదూ నా ధోరణి? ప్లీజ్ డోన్ట్ వర్రీ! నే చెప్పేది సావధానంగా వినండి. కృష్ణాపురానికి రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా వెళ్ళాను. అప్పటికి ఒంటరి వాణ్ణే కాదు, తుంటరిని. అందంగా కనిపించిన సరళను చూడగానే ఆమెపై కన్ను వేశాను. ఎవర్తెరా అది? అని గ్రామ బారికను అడిగాను. ఫర్లేదు, ఆ బాపతే కాని, బాబూ, మరీ పోరంబోకు కాదు. దానికి నచ్చాల. నచ్చిన వేపుమొగ్గే రకం అని వాడికి తెలిసిన కథలు చెప్పాడు. సరళా, ఐ లవ్ యూ! అంటూ చీటీ



**కుక్కగొడుగులు** పేరు వినని వారు, ఒకటో అరో ఎప్పుడయినా చూడని వారు అరుదుగానే ఉంటారు. కానీ, పోషక విలువల దృష్ట్యా, ఆహారంగా వాటి ఉపయోగం ఎంత ఉన్నదీ అందరికీ తెలియక పోవచ్చు.

కుక్కగొడుగుల్లో 40 శాతం మాంసకృత్తులు, ఎ, సి, డి, ఇ, బి—కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. వీటిలో తక్కువ పిండి పదార్థమూ, ఎక్కువ 'కొలెస్ట్రాల్' తగ్గించే పదార్థాలూ ఉన్నందున ఇవి మధుమేహం, గుండె జబ్బు గల వారికి ఆహారంగా వైద్యుల చేత సిఫారసు చేయబడుతున్నవి.

అయితే, కుక్కగొడుగుల్లోనూ చాలా రకాలు ఉన్నవి. అన్నీ ఆహారంగా ఉపయోగపడవు. కొన్నిట్లో విషపదార్థాలుకూడా ఉంటాయి. అందువల్లనే ఆహారంగా పనికి వచ్చే వాటిని గుర్తించలేక చాలామంది వాటిని తినేందుకు భయపడుతూంటారు. అయితే తినడానికి ఉపయోగపడే కొన్ని రకాల తెల్ల కుక్కగొడుగుల్ని ఒక్కసారి చూస్తే, అవి ఎక్కడ ఉన్నా ఎప్పుడయినా సులభంగా గుర్తించవచ్చు.

ముఖ్యంగా మూడు రకాల కుక్కగొడుగులను మన ఇళ్ళలోకూడా, పెరటి తోటల్లో ఇతర కూరగాయల మల్లే పెంచుకో వచ్చునని బెంగుళూరు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్, ప్లాంట్ న్యూట్రిషన్ విభాగం సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్, బెంగుళూరు వారు జరిపిన పరిశోధన ఫలితంగా మన దేశంలోని వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులు, అగేరికస్, ధింగ్రీ, ప్లోర్విరియోలా అనే మూడు రకాల కుక్కగొడుగులను పెంచుకునేందుకు అనుకూలంగా ఉంటాయని తేలింది.

అగేరికస్ రకం చల్లని కొండ ప్రాంతాల్లోను, ధింగ్రీ రకం కొద్దిగా హెచ్చు ఉష్ణోగ్రత గల ప్రాంతాల్లోను, ప్లోర్విరియోలా లేక వరిగడ్డి రకం మన రాష్ట్రం వంటి అధిక ఉష్ణోగ్రత గల ప్రాంతాల్లోను బాగా పెరుగుతాయి. అయితే, కృత్రిమంగా సృష్టించబడిన వాతావరణ పరిస్థితుల్లో ఏ రకాన్ని అయినా, ఏ ప్రాంతంలో అయినా పెంచగల అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు బెంగుళూరు, మైసూరు ప్రాంతాల్లో విరివిగా పెంచుతున్న ధింగ్రీ రకాన్ని మన ప్రాంతంలో నీళ్ళు చల్లిన గోనెసంచులతో చల్లబరిచిన గదిలో పెంచవచ్చు.

బాగా గాలి, వెలుతురు ప్రసరించే రెండు కిటికీలు ఉన్న ఏ గదిలో నయినా కుక్కగొడుగులు పెంచుకో వచ్చు. రెండు కేజీల కుక్కగొడుగులు కావాలంటే, ముందుగా రెండు సీసాల 'స్పాన్' లేక కుక్కగొడుగు బీజం, ఒక కట్ట వరిగడ్డి, నాలుగు ప్లాస్టిక్ సంచులు సమకూర్చుకోవాలి. గడ్డిని చిన్న ముక్కలుగా కత్తిరించి ఎనిమిది గంటల పాటు శుభ్రమయిన నీటిలో నాన నిచ్చి బయటికి తీయాలి. ఎక్కువ అయిన నీరు వేరుచేసి, తిరిగి వేడి నీటిలో పదిహేను నిమిషాలు ఉంచాలి. మళ్ళీ హెచ్చుగా ఉన్న నీటిని వేరు చేసి, ప్లాస్టిక్ సంచిలో మూడు వంతుల దాకా నింపి ఉంచుకోవాలి. అన్ని భాగాల్లోను సమంగా ఉండేలా కుక్కగొడుగు బీజాన్నికూడా చల్లి ఉంచుకోవాలి. దాని మెంబడే కొద్దిగా బియ్యపు తవుడు కాని, ఉలవపిండి కాని చేర్చి ఉంచితే, కుక్కగొడుగులు మరింత ఏపుగా పెరుగుతాయి.

సంచి మూతిని గట్టిగా కట్టేసి అక్కడక్కడా గాలి పోవటానికి వీలుగా కొన్ని రంధ్రాలు చేయాలి. తరవాత దాన్ని అలాగే చల్లని ప్రదేశంలో ఉంచి ఇరవై రోజుల తరవాత మూతి కట్టు విప్పాలి. రోజుకు నాలు గయిదు సార్లు పొగ్పున నీళ్ళు చల్లుతూ ఉంటే, మూడు లేక నాలుగు రోజుల తరవాత కుక్కగొడుగులు పెరిగి, బయటికి రావటం కనిపిస్తుంది.

మొత్తంమీద రెండు కేజీల కుక్కగొడుగులు పెంచటానికి తొమ్మిది రూపాయలు ఖర్చు అవుతుందని తేలింది (బజారులో కుక్కగొడుగుల ఖరీదు కేజీ ఒకటికి రు. 20 నుండి రు. 24 ఉన్నది). అందుకు అవసరమైన 'స్పాన్' లేక కుక్కగొడుగు బీజాన్ని సీసాల్లో ఏ అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీ, లేక ఇన్‌స్టిట్యూట్ వారి వద్ద అయినా కొనుగోలు చేసుకోవచ్చు. అన్ని రకాల కూరగాయలు,పప్పు దినుసుల కన్నా హెచ్చు పోషక విలువ గల ఈ కుక్కగొడుగుల ఉపయోగాన్ని మనలో హెచ్చుమంది గుర్తించిన కొద్దీ, వాటి విత్తనాన్నికూడా మామూలుగా కూరగాయ విత్తనాలు అమ్మే షాపుల్లో పొందగల అవకాశం ఉంది.

కుక్కగొడుగులను ఉపయోగించి ఎన్నో రకాల వంటకాలు, పూరగాయ కూడా తయారు చేసుకోవచ్చు.

కుక్కగొడుగులను బఠానీతో చేర్చి, మసాలా కూరనూ, సెనగపిండి, ఉల్లిపాయలతో చేర్చి పకోడీలనూ చేసుకోవచ్చు. వీటి గొడుగు భాగంలో మసాలా కూరి నూనెలో వేయించి, బ్రెడ్‌తో చేర్చి ఉదయం ఫలహారంగా తీసుకో వచ్చు. కోడిగుడ్లు, ఉల్లిపాయలతో కుక్కగొడుగు ముక్కలు చేర్చి తయారు చేసిన ఆమ్లెట్లు చాలా రుచిగా ఉంటాయి. వీటిని కొద్దిగా గోధుమపిండి, టొమాటోతో చేర్చి ఉడికించి సూప్‌కూడా చేసుకోవచ్చు.

**-వింధ్యవాసిని**

---

వ్రాసి పంపాను. సమాధానం కొరకు ఎదురు చూస్తూంటే బాగా పొద్దు పోయాక ఒక్కతే వచ్చింది నా గదికి. ఫర్వాలేదు, గట్టి పిండమే అను కున్నాను. అసలే ఆడదంటే సదభిప్రాయం లేని వాడిని. పచ్చి పోరంబోకనుకున్నాను. 'ఏమండోయ్! లవ్వులో పడ్డారు. అంతేనా? ఆపైన ఇంకేమైనా ఉన్నట్టా, లేనట్టా?' అంటూ వచ్చింది. ఎందుకైనా మంచిది కదా అని, కాదంటే తిరిగి పోతుందేమోనని, 'ఐ లవ్ యూ వెరీ మచ్' అనేశాను. అంత నవ్వు చేయకండి. నా సంగతి ఇంత వర కెవరూ నిజం చెప్పలేదన్నమాట. ఒకడు వేసేదేమి టంటూ ప్రారంభించి, తన కథ తానే చెప్పుకు పోయింది. 'ప్రేమించా ఎవరునంటే ఆ ప్రసాద్ ఒక్కడినే ప్రేమించాను. తరవాత ప్రేమంటే నమ్మకం పోయింది. ఒడుసు తొక్కిన దాన్నండోయ్. ప్రేమ, పెళ్ళి అనే వాటికి అనర్హురాలిని. అమాయకంగా ప్రేమించి పారేయకండి నన్ను' అని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పింది. అంత ధైర్యంగా తనకు వ్యతిరేక సాక్ష్యం తానే చెప్పుకొంటున్న ఆమెలోని నిజాయితీకి దిగ్భ్రాంతి చెందాను. భూగర్భజలం మార్గం దొరికినప్పుడు ఊటగా పెల్లుబికినట్టు నాలో స్త్రీల వివేకం అణగారి పోయిన సానుభూతి పెల్లుబికింది. 'సరళా! నేను నిన్ను తప్పక పెళ్ళాడతాను' అంటూ అంటున్న ఆ క్షణాన్నే నిశ్చయం చేసుకున్నాను.

'వద్దండీ, బాబూ. వద్దు, వద్దు. ఇన్ని వివరాలు చెప్పినా మీ కింకా మతిలేదా? ఇంకా చెప్పమంటారా?' అంది. ఆ నిష్కల్మషత్వానికి ఆశ్చర్యం పొంది చెప్పమన్నాను. చెప్పుకు పోయింది.

'చేత నున్న మాణిక్యాన్ని మీరు మట్టిలోకి విసిరారు, ప్రసాద్‌గారూ. రాయి అనుకొని దాన్ని మరింత అణగ దొక్కారు, మీ తరవాత కొందరు. కడిగి బయటికి తెచ్చుకున్నాను నేను. నిజంగా మీరు చాలా దురదృష్టవంతులండీ, ప్రసాద్ గారూ!" అన్నాడు ధర్మారావు.

ప్రసాద్ నోటనే ఈ కథ విన్నప్పుడు—'వాట్ ఈజ దిస్?!' అనిపించింది. *